పండ్ల తోటల పెంపకానికి రాయితీ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

2023 - 24 సంవత్సరానికి పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఉద్యనవన శాఖ అధికారిని జి. సంగీతలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఐదు ఎకరాల లోపు అనువైన భూమి కలిగి, జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యమన శాఖ అధికారులను సంప్రదించి ఈనెల 31 లోగా పండ్ల తోటల పెంపక%శ్% రాయితీలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

1

యాదాద్రిభువనగిరి

శుక్రవారం 21 జులై 2023

తుంగతుర్తి కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి రాజగోపాల్

నవతెలంగాణ-తుంగతురి

మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టును జిల్లా జడ్జి రాజగోపాల్ గురువారం సందర్శించారు. ఈ మేరకు కోర్టులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన భవన నిర్మాణానికి మండలకేంద్రంలోని 365 జాతీయ రహదారిపై కేటాయించిన భూమిని జడ్జి రాచర్ల శాలినితో కలిసి పరిశీలించారు. నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హేమలత, న్యాయవాదులు తాళ్ళపల్లి సత్యనారాయణ, జిల్లా కుమారస్వామి, నాగరాజు, అనిల్, వంశీ, కోర్టు సిబ్బంది అంజయ్య, పద్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా వర్షం



భూదాన్‌పోచంపల్లి

- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ, ఆలేరు పెద్దవాగు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. యాదాద్రిభువనగిరి జిల్లాలో అధికంగా వర్షం పడడంతో మూసీ, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆలేరులో పెద్దవాగు, భూదాన్‌పోచంపల్లిలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులపై నుండి నీళ్ల ప్రవహిస్తుండడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . వరి, పత్తి కురగాయల పంటలు నీట మునిగాయి. వర్షం ఇలానే కొనసాగితే మొలకెత్తిన విత్తనాలు మురిగిపోయే అవకాశాలున్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలో అత్యధిక వర్షపాతం 25.9 మిల్లీమీటర్లు నమోదు కాగా అది తక్కువగా బొమ్మలరామారం మండలంలో 2.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మూసీ కాలువలు పొంగిపొర్లుతున్నాయి. హైదరాబాద్ నుండి పెద్ద ఎత్తున నీరు వస్తుండడంతో మూసీకి ఆనుకొని ఉన్న పొలాలు మునిగిపోయాయి.

పట్టణంలో రోడ్లపై నీరు

భువనగిరి పట్టణంలోని మురుగు కాలువలో నీరు నిలిచి ఆ నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు నీరు నిల్వకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్య కార్మికులు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. ఆలేరు మండలంలోని ఆలేరు కొలనుపాక గ్రామాల మధ్యలో వాగుపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. భువనగిరి మండలం మూసీ కాలువలపై నీరు పొంగిపొర్లుతున్నాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాలు ,గాలులు వీస్తున్న ఈ సందర్భంగా విద్యుత్ శాఖఅధికారులు పలు సూచనలు చేశారు. ప్రజలందరూ అవగాహన కలిగి వుండాలని కోరారు. వర్షాలు , గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలనుతాకొద్దని తెలిపారు. . రైతులందరూ మోటార్ల దగ్గర జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడినా ,స్తంభాలు విరిగి పడినా సంబంధిత లైన్‌మెన్‌కు గాని సంబంధిత సబ్ స్టేషన్‌కు గాని వెంటనే తెలిపాలని కోరారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ఆలేరు పెద్దవాగు

ఆలేరుటౌన్ : కురుస్తున్న వర్షాల కారణంగా గంధ మల్ల చెరువు నుండి, రాజపేట , జనగామ జిల్లా బచ్చన్నపేట మండలాలలోని పలు చెరువుల నుండి అలుగులు వస్తుండడంతో గురువారం ఆలేరు పెద్దవాగు ఉదయం 10:00 నుండి భారీ వరద నీరు ప్రవాహం మొదలైంది. రైల్వే ట్రాక్ కింద ఉన్న కానాలన్నీ లో వరద నీరు ప్రవహిస్తోంది. భారీ వర్షాల కారణంగా ప్రవహిస్తున్న పెద్దవాగును శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద చూసేందుకు పట్టణం నుండి, ఇతర ప్రాంతాల నుండి సందర్శకులు తరలివస్తున్నారు. గతేడాది కురిసిన వర్షాలకు నాలుగు నెలల పాటు పేద్దవాగు ప్రవహించింది.



ఆలేరుటౌన్

మరో 48 గంటలు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రభుత్వం పాఠశాలలు కళాశాల సెలవులు ఇవ్వడంతో పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూసివేశారు. వర్షం, భారీగా కురుస్తుండడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు.

గత ఐదు రోజుల నుండి భారీగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రామకృష్ణ, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ చక్రపాణిలు ప్రజలను కోరారు. ఇండ్లకు పరిమితం కావాలని, తప్పనిసరి అయితేనే వర్షం తగ్గుముఖం పట్టాక ఆరుబయటకు రావాలని సూచించారు. పాడుబడిన ఇండ్లు ఉంటే తమ తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాత ఇండ్లు ఖాళీ చేయాలని ప్రజలను కోరారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

భూదాన్‌పోచంపల్లి : మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. జూలూరు రుద్రవెల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి మూసీ ఉప్పొంగడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీబీనగర్ ,భువనగిరికి ప్రయాణం చేయాలంటే పెద్ద రావులపల్లి, పిలాయిపల్లి గ్రామాల నుండి ప్రయాణం చేయాల్సి వస్తోంది. జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు కళకళలాడుతున్నాయి. వర్షాలకు రోడ్లు చిత్తడి చిత్తడి కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సైకిల్ యాత్ర

- యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ- నకిరేకల్

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర ను గురువారం నకిరేకల్ పట్టణంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అసౌకర్యాల నడుమ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గతంలో మంత్రులు ప్రకటించిన మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు రావాల్సిన సుమారు రూ. 5100 కోట్ల స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ళ సంరక్షణ- ప్రభుత్వ విద్య పరిరక్షణకు సంఘర్షణ సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.. ఈ యాత్రలో వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, యాత్ర బృంద సభ్యులు లక్ష్మణ్, రేణుక, సైదా, వెంకట్, రమేష్, గోపీనాథ్, రవీందర్, జగదీష్, జగన్, వీరన్న, తరుణ్ సాయి, అభిలాష్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర మండలంలోని ఐటిపాముల గురుకుల ఆశ్రమ పాఠశాలకు గురువారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు వసతి గృహాల విద్యార్థులకు నోట్ బుక్ లు ,యూనిఫామ్, పెట్టెలు ,పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురుకులాలకు సొంత భవన లేకపోవడంతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వర్షకాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి యాత్ర నాయకుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సాగుతుందని తెలిపారు. ఈ యాత్రలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్, లక్ష్మణ్, రేణుక, వెంకట్, గోపీనాథ్, రమేష్, రవీందర్, జగదీష్, జగన్, తరుణ్, సంపత్, రాహుల్, శ్రావణ్, చంద బృంద సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి : ఎస్పీ



నవ తెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ అపూర్వరావు సంబంధిత సీఐ,ఎస్ఐలను ఆదేశించారు. ఫంక్షనల్ వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలని , అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,జూదం, పీడీఎస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విచారణలో ఉన్న కేసులను శాస్త్రీయ పద్ధతులతో విచారించాలని, శాస్త్రోక్తమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ఆదేశించారు. సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాద రావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమేష్, డీఎస్పీలు, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

వ్యవసాయమంటే దండుగ కాదు..

పండుగ అని నిరూపించాం



- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

వ్యవసాయం అంటే దండుగ కాదు.. పండుగ అని నిరూపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలపరిధిలోని శ్రీనివాసాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన సభల్లో స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు వ్యవసాయం అంటే దండుగ అని అంటే నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం అంటే పండుగ అని నిరూపించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అంధకారంలో పోతుందని అప్పుడు విమర్శించారు..కానీ నేడు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తూ దేశంలోని విద్యుత్ సరఫరాలో ఆదర్శంగా ఉన్నామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ చెప్పుకునే గుజరాత్ రాష్ట్రంలో వ్యవసాయానికి ఆరు గంటల కన్నా ఎక్కువ విద్యుత్ అందించడం లేదని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కావాల్సినంత విద్యుత్ అందిస్తున్న తెలంగాణ అందిస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడే వ్యవసాయానికి మూడు గంటలు విద్యుత్ చాలనడం భవిష్యత్‌లో తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ఏమి చేయబోతున్నామని చెప్పడమేనన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మద్దిగాని శ్రీనివాస్‌గౌడ్, కడియం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు దిక్సూచిగా బాపూజీ గ్రంథాలయం



నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు కోదాడ పట్టణంలోని బాపూజీ గ్రంథాలయం దిక్సూచిలా మారింది. పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడం కోసం ఎన్నో కలలు కంటారు. కానీ వాటిని సాకారం చేసుకునేందు కు ఆర్థిక సమస్యలు అడ్డుపడుతుంటాయి. వేల రూపాయలు పెట్టి స్టడీ మెటీరియల్ కొనే స్తోమత ఉండదు. ప్రశాంతంగా చదువుకునే వాతావరణం ఇంట్లో లేని వాళ్ళు కోకొల్లలు. కనీసం స్టడీ చైర్ సౌకర్యం కూడా లేని వారు ఉన్నారు. ఈ నైపద్యం లో కోదాడ బాపూజీ గ్రంథాలయంలో నిరుద్యోగులకు అండగా నిలిచింది. పోటీ పరీక్షల కోసం అనేకరకాల విలువైన పుస్తకాలను సమకూర్చింది. అంతేకాకుండా ఏకాగ్రతతో చదవడానికి విశాలమైన గదులు ,ఫ్యాన్ సౌకర్యం కూడా కల్పించింది. గ్రంథాలయ చైర్మెన్ రహీం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అన్ని విధాలా సహాయ సహకారాలు మౌలిక సదుపాయాలు కల్పించారు. దాతల సహకారంతో కూర్చొని చదువుకోవడానికి స్టడీ చైర్లు, మంచినీరు, కొద్ది రోజులు మధ్యాహ్నభోజనం వంటి సౌకర్యాలు కల్పించారు. దీంతో ఉన్నత విద్యలు చదివిన కోదాడతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి యువత అనేకమంది గ్రంథాలయానికి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. సుమారు 80 మందికి పైగా యువతీ యువకులు కాంపిటేటివ్ పరీక్షల కోసం గ్రంథాలయంలో సన్నద్ధమవుతున్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కార్యవర్గం గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు ఇస్తుండంతో యువకులు ఉద్యోగాలు సాధించడానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుంది. రోజు వారీ దినపత్రికలు,మ్యాగజైన్‌లు,చరిత్ర, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజికశాస్త్రాల పుస్తకాలు సమకూర్చి నిరుద్యోగులకు మార్గదర్శకంగా ఉన్నారు. ఇప్పటికే అనేక మంది కానిస్టేబుల్, ఎస్ఐ,గ్రూపు-1 పరీక్షల్లో విజయం సాధించారు. గ్రంథాలయ చైర్మెన్ రహీం, పాలకవర్గం, దాతలు అండగా ఉండడం వల్లే తాము నగరాలకు కోచింగ్‌లకు వెళ్లకుండా ఉచితంగా చదువుకుంటున్నామని నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు, రిమాండ్

నవతెలంగాణ-నూతనకల్

దొంగతనం కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి,స్థానిక ఎస్ఐ సీహెచ్.నరేష్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు .కొమ్మరగిరి యాకోబ్ గ్రామం బ్రాహ్మణపల్లి మండలం పిడుగురాళ్ల, జిల్లా గుంటూరుకు చెందిన అతను వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి సమయాల్లో తాళాలు వేసిన దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని గుడిలోకి చొరబడి హుండీలను ఎత్తుకెళు్తన్నాడు. గతంలో వెంకేపల్లి గ్రామంలో సీతా రామాంజనేయస్వామి గుడిలో, తుంగతుర్తి మండల పరిధిలోని గుడితండా, దొనబండ తండాలో చొరబడి హుండీలను ఎత్తుకెళ్లాడు.(గురువారం) ఎర్రబాడు ఎక్స్‌రోడ్డు వద్ద పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంలో అనుమానాస్పదంగా కనిపించి పారిపోయేందుకు యత్నించగా అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించాడు. దీంతో అతన్ని పోలీసులు రిమాండ్ చేశారు. దొంగతనం కేసును చేధించినందుకు సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం పోలీస్ సిబ్బందిని అభినం దించారు.

ఈ కార్యక్రమంలో నారాయణ, అరవింద్, తిరుపతయ్య అమృతయ్య, రాము, పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆ రంగంలో రాణించాలని వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ,దేశం అభివృద్ధి చెందుతుందని శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు,.గురువారం మండల కేంద్రంలో చలిగంటి అరవింద్ ఏర్పాటు చేసిన జెఎస్ఎస్ ఎంటర్ప్రైజెస్ ఏషియన్ పెయింట్స్ వారి నూతన దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా స్వయం ఉపాధిని పెంచుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితిజిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్,ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాలదామోదర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు చూడి లింగారెడ్డి,ఎంపీటీసీ లు పన్నాల రమామల్లారెడ్డి గాడుదుల రజిత లింగరాజు, పన్నాల సైదిరెడ్డి ప్రశాంత్ గుర్రం భార్గవ్,చలిగంటి నాగయ్యపసుల రవి లింగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 23 వరకు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చెట్లు తొలగించడం చేస్తున్నందున నేటి నుంచి ఈనెల 23 వరకు ఉదయం 6గంటలు నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగుతుందని విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ కే చంద్రశేఖర రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా: ఎస్పీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఎస్పీ కె.అపూర్వరావు అన్నారు. నల్లగొండ షి టీమ్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటు తో మృతి చెందిన ఏఎస్ఐ యాదగిరి సతీమణి అరుణకు ఎస్పీ అపూర్వరావు రెండు లక్షల రూపాయలు చెక్కును గురువారం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, సెక్రెటరీ సోమయ్య, కుటుంబ సభ్యులున్నారు.

మినీ గురుకుల కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-పెద్దవూర

మినీ గురుకుల కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గురువారం పెద్దవూర, త్రిపురారం, చందంపేట, మండలాల లోనిగిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాల కాంట్రాక్టు ఉద్యోగులు నల్గొండ జిల్లా కలెక్టర్ కర్యాలయం ముందు బైటాయించి వర్షాన్ని, ఈదురు గాలులను సహితం లెక్కచేయకుండా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో తాము విధులు నిర్వహిస్తున్నామని, తమకు పీఆర్సీ ఆమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,మినీ గురుకులసిబ్బందిని రెగ్యులైజేషన్ చేయాలని కోరారు.ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండు చేశారు.ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా చేస్తామన్నారు.ఈ ధర్నాలో ఉపాధ్యాయులు రంగశ్రీ, విమల, ఝాన్సీ, శ్వేత, సరోజ, సైదమ్మ జ్యోతి, రోజా, నాన్‌టీచింగ్ సిబ్బంది స్వర్ణలత, బాలమ్మ, మౌళి, బుజ్జి పాల్గొన్నారు.ఆయా మండలాల మినీ గురుకుల ఉపాధ్యాయులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నాంపల్లి

విస్తారంగా వర్షాలు కురుస్తున్న కారణంగా వాగులు, వంకలు పొంగి ప్రవహించి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనంతుల నవీన్‌కుమార్ సర్కిల్ పరిధిలోని నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి ప్రజలకు ప్రకటన ద్వారా సూచించారు. పొంగి ప్రవహించే వాగులు, కాలవలను దాటేందుకు ఎవరు ప్రయత్నించవద్దని,పొలాల్లోకి వెళ్లే రైతులు విద్యుత్ స్తంబాలు, బోరు మోటార్ల దగ్గర్లోకి వెళ్ళవద్దని, గ్రామాల్లోని వీధుల్లో తడిసిన విద్యుత్ స్తంభాల దగ్గర్లోకి వెళ్ళటం, వాటిని ముట్టుకోవటం వంటివి చేయకూడదని, ఇళ్ల వద్ద దుస్తుల ఆరేసేవారు కరెంట్ తీగలను, టీవీ కేబుల్ వైర్లను అంటుకోకుండా దూరంగా ఆరవేసుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్నారులను ఇంటి నుంచి బయటకు వెళ్లనివ్వకుండా, ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాకుండా ఉండాలని కోరారు. అత్యవసర సమయాల్లో 100 కి ఫోన్ చేసి అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ఇండ్లు కూలిపోయినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాధులు బారిన పడినవారు వైద్య సిబ్బందికి సమాచారము ఇచ్చి వారి సేవలను పొందాలని తెలిపారు.

ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-దామరచర్ల

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీవో చెన్నయ్య కోరారు.దామరచర్లలో గురువారం జరిగిన ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు, బీఎల్వోఏ యాప్, బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసీల్దార్ గణేష్,ఎస్ఎల్ఎంటీ బాలు,డీఎల్ఎంటీ గుడిపాటి కోటయ్య రాజు, రామచంద్రు, జనార్ధన్, సైదిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది దొంగరి సతీష్‌కుమార్, హిమబిందు, కల్యాణ్, సూపర్వైజర్లు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



కాంగ్రెస్‌ను నమ్మి రైతులు ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.గురువారం మండలంలోని ఆలగడప, కొత్తగూడెం రైతు వేదికల్లో రైతులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ మాత్రమే సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాత్రిపూట ఇచ్చిన కరెంటుతో అనేకమంది రైతులు మృతిచెందారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడొద్దన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.24 గంటలు విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా మూడు గంటల విద్యుత్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్‌తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండలఅధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, రైతు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు ప్రసాద్, చిలుక విద్యాసాగర్, భిక్షానాయక్, పాపారావు, పులి జగదీష్, పూసపాటి రాజయ్య, లింగయ్య శ్రీకాంత్‌రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. టాప్రా సీనియర్ నాయకులు వి.బంగారయ్య అధ్యక్షత జరిగిన ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతినెల 1న పెన్షనర్లకు పెన్షన్ చెల్లించాలని, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ , యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడ్ల సైదులు, టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ కోల్ మైన్స్ పెన్షనర్ల కనీస పెన్షన్ ను రూ.15000 గా నిర్ణయించి డీఆర్ లు అమలు వర్తింపజేయాలని కోరారు. పెన్సనర్ల పెన్షనర్లు పొందే జీవన భృతిపై ఆదాయపన్నును రద్దు చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు డా. మల్లు గౌతం రెడ్డి సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్, రెడ్డి,నల్గొండ డివిజన్ టాప్రా అధ్యక్షులు చిలుక సోమయ్య, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య , నకిరేకల్ డివిజన్ టాప్రా గౌరవ అధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు చాపల అంజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి పట్టేటి కృష్ణయ్య ,మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గర్దాసు సత్యనారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి ,నాంపల్లి ఏరియా టాప్రా కన్వీనర్ శ్రీమతి రబియా బేగం , టాప్రా నాయకులు లెంకెల మాధవరెడ్డి, మక్బుల్ సింగ్, ప్రకాష్ రావు, నాగేశ్వరరావు , మిర్యాల కేశవులు పాల్గొన్నారు.



సమానపనికి సమాన వేతనం చెల్లించాలి

- సమ్మెకు మున్సిపల్ కార్మికుల మద్దతు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నలగొండ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ ఎంపీడీవో కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరవధిక సమ్మెకు 15వ రోజు కొనసాగింది. మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ఒకే రకమైన పనులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలలో ఇంత వ్యత్యాసం



గుర్రంపోడులో..

ఉండడం సరికాదని వెంటనే మున్సిపల్ కార్మికుల మాదిరిగా కేటగిరీల వారీగా 16,500, 19000,22000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవో 60 ప్రకారం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ పెరిక అంజమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, వడ్డేపల్లి యాదయ్య, దున్న అనిల్ కుమార్, పోలే నాగమణి, చింత నాగయ్య, చింతకింది భద్రయ్య, రాములు, ఆకారపు చిన్న, పోలే సుధాకర్ కాసర్ల భాస్కర్, మామిడి నరసింహ, స్వామి, ఉప్పునూతల శ్రీశైలం, సాయి, సమీనా, వాని, భీమనపల్లి మల్లయ్య, సింగపంగా లింగమ్మ పెరిక కళావతి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుదాం

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

కొండమల్లేపల్లి :రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేవరకు పోరాడుదామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె కు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. పంచాయతీ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని. వారు చేస్తున్న పనికి తగ్గట్టుగా రూ.26వేల వేతనం ఇవ్వాలని కోరుతున్నారని పేర్కొన్నారు. మల్టీపర్పస్ పేరుతో కార్మికులను బానిసలకంటే హీనంగా వాడుకుంటున్నారని తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కామేశ్వర్, సీఐటీయూ నాయకులు పగిడిమర్రి సర్వే మీనా ఆంజనేయులు ,యాదయ్య ,వెంకటమ్మ, యాదమ్మ ,లక్ష్మమ్మ ,మహిళా సంఘం నాయకురాలు కిరన్మయి, ముత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

చండూరు :గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చండూరు, గట్టుప్పల్ మండలాల కార్మికులు, చండూరు మండల కేంద్రంలోని చౌరస్తాలో జోరు వానలో సమ్మె కొనసాగింది. గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మె 15 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, దోటి సుజాత,కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, బిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ పాల్గొన్నారు..

పెద్దవూర:గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపొతే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ యూనియన్ అధ్యక్షులు కూన్‌రెడ్డి మంగారెడ్డి అన్నారు.గురువారం తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు15వ రోజులుగా చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఊర ప్రభాకర్, మండల నాయకులు వేణు, కృష్ణ, చన్నారెడ్డి, లాలు, సత్యం, ఈదయ్య, యాదమ్మ, పాపమ్మ,తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మండలకేంద్రంలో జీపీ కార్మికులు వర్షంలోనూ నిలబడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్,మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు,ఎస్‌కె.జైలు, సైదులు కృష్ణారెడ్డి,నాగయ్య,జోలమ్మ, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్‌కే.నాయుడు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

డిండి : జీపీ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు నెలకు రూ.26 వేలివ్వాలని



నల్లగొండలో..

కోరారు.అనంతరం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బుశిపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, రమావత్ జోహార్‌లాల్, ఎర్ర గణేష్,, లాబాను, భారతి, పరమేష్, కృష్ణయ్య లక్ష్మయ్య, సునీత, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మెకు టీడీపీ మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ మద్దతు తెలిపారు.మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, అధికార ప్రతినిధి పోలేపల్లి ప్రకాష్, తెలుగు యువత మండల అధ్యక్షులు



చండూరులో...

దానబోయిన నరేష్, మండల నాయకులు ఏదుళ్ళ రాములు, వంగూరు యాదయ్య, చిర్ర యాదయ్య బాలు, గాసిరాం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి నరేష్, పల్లెటి హరికృష్ణ వెంకటయ్య, స్వామి, యాదగిరి, రవి, భూషయ్య ఎల్లయ్య, శంకర్, లక్ష్మయ్య అరుణ, యాదమ్మ సరిత, పార్వతమ్మ సులోచన, సైదమ్మ ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్నటువంటి నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకున్నది.సమ్మెలో వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పోలేపల్లి రాములు, ఊరి పక్క వెంకటయ్య, ఒంపు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఉచిత విద్యుత్ బంద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ రైతులు క్షమించరని, కాంగ్రెస్ను గెలిపిస్తే ఉచిత విద్యుత్ నిలిచిపోతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఆలగడప, కొత్తగూడెం రైతువేదికల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా నిలిచిన కేసీఆర్‌పై అనేక అసత్యపు ఆరోపణలు చేస్తూ రైతులను సామాన్య ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలలో అమలు చేసే దమ్ముందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్‌ఎంపీపీ అమరావతి సైదులు, మండల అధ్యక్షులు మట్టిపల్లి సైదులుయాదవ్, రైతుసమితి మండలఅధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల ప్రధానకార్యదర్శి,పీఎస్‌కే.ప్రసాద్, పాక్స్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ చిలుక విద్యాసాగర్, భిక్షానాయక్, కట్టెబోయిన పాపారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ పులి జగదీష్, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు పూసపాటి రాజయ్య, జెట్టి లింగయ్య శ్రీకాంత్‌రెడ్డి, జక్క నాగేశ్వరరావు, ధీరావత్ మంచానాయక్ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో...

తిరుమలగిరిసాగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకొస్తే మళ్లీ కరెంటు కోతలు తప్పవని జెడ్పీవైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంపత్‌కుమార్ అన్నారు. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు పై మాట్లాడి తీరుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో తీర్మానం చేయించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు పిడిగం నాగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసిరెడ్డి,గ్రామ రైతు అధ్యక్షుడు సాగం కోటిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల్,ఉపాధ్యక్షుడు చెవ్వ నాసర్‌రెడ్డి,దేవాలయ చైర్మెన్ నాదెండ్ల వెంకట్‌రెడ్డి,మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ పాల్గొన్నారు.

తాటికోల్ సర్పంచ్ అరెస్టు

నవతెలంగాణ-దేవరకొండ

మండలంలోని తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణగౌడ్‌ను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.గురువారం గ్రామంలోని రైతు వేదికలో బీఆర్ఎస్ సమావేశం ఏర్పాటు చేశారని, ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించగా సర్పంచ్‌ను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన రైతువేదికలో రైతుల సమావేశం అంటూ బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారని ఆరోపించారు.రైతు సమావేశం కాదని పార్టీ ప్రచార సమావేశమని పేర్కొన్నారు.



పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి సుచరిత పంటల నమోదు పరిశీలించారు. అదేవిధంగా రైతులు సర్వే నెంబర్ వారీగా వేసిన పంటలను పరిశీలించారు. రైతులు తమ పంటల వివరాలను పంటలు వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.నాంపల్లి రైతు వేదికను పరిశీలించి మండలంలోని వ్యవసాయ విస్తరణఅధికారులతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తమ క్లస్టర్ పరిధిలోని ప్రతి రైతుకు రైతుబీమా నమోదు చేయాలని, పంటల పంటల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు సాలయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాల కోసమే ఆర్‌అండ్‌బీ రోడ్డును పగులగొట్టాం

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజల అవసరం కోసమే తాటికోల్ ఎక్స్‌రోడ్డులో ఉన్న ఆర్ అండ్‌బీ రోడ్డును పగులగొట్టామని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు అన్నారు. గురువారం నవతెలంగాణ దినపత్రికలో కాంట్రాక్టు కోసం రోడ్డును పగులగొట్టారని వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డు, ప్రక్కన భవనసముదాయముల యజమానులు అక్కడ వున్న డ్రయినేజీ మీద నిర్మాణాలు చేపట్టినందున, రానున్న వర్షాకాలం దృష్ట్యా 10 రోజుల నుండి పట్టణంలో అన్ని డ్రయినేజీల పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు.అందులో భాగంగానే తాటికోల్ ఎక్స్‌రోడ్‌లో డ్రయినేజీ పూడిక తీయుటకు ఇబ్బంది ఉన్నందున ఆర్‌అండ్‌బీరోడ్డును పగులగొట్టామని తెలిపారు.కానీ ఇది ఎవరి స్వలాభం కోసమో,కాంట్రాక్టు కోసమే కాదని తెలిపారు.కేవలం పట్టణ ప్రజల అవసరం కోసమే ఈ పనిని చేపట్టామని తెలిపారు.



పొంగులేటికి ఘనస్వాగతం

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ నుండి ఖమ్మంకు వెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గురువారం స్థానిక 7 స్టార్‌హోటల్ వద్ద టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.ప్రచార కమిటీ కోచైర్మెన్‌గా నియమితులైనందుకు పొంగులేటికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు.

పీర్లచావిడి నిర్మాణానికి డెక్కన్ సిమెంట్స్ ఆర్థికసాయం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో పీర్లచావిడి పునర్నిర్మానానికి, డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం రూ.2.50 లక్షల ఆర్థికసాయం అందజేసింది.నిర్మాణం పూర్తి చేసుకున్న చావిడిని గ్రామస్తులతో కలిసి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు గురువారం ప్రారంభించారు. అడుగగానే ఆర్థికసాయం అందించిన డెక్కన్ సిమెంట్ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సుబ్బారావు, పీర్లచావిడి కమిటీ చైర్మెన్ సైనావలి, సెక్రెటరీ తాయాసైదులు, ట్రెజరర్ శ్రీనివాస్, ఫ్యాక్టరీ డిప్యూటీ మేనేజర్ ఫయాజ్, విచ్చల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరుజాబితాను తప్పుల్లేకుండా రూపొందించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఓటరుజాబితాను తప్పుల్లేకుండా రూపొందించాలని తహసీల్దార్ కార్తీక్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల బూత్ లెవెల్,సూపర్‌వైజర్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వ్యక్తి పేరున ఒకటి కంటే ఎక్కువఓట్లు కలిగి ఉండడం, మరణించిన వారి పేర్లు సైతం ఓటరు జాబితాలో ఉండడం వంటివి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించుకోవాలన్నారు.ఓటరుజాబితాలో ఉండే ఫొటోలు క్లియర్‌గా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు.గ్రామంలో నివాసం ఉండే వాళ్ళ పేర్లు మాత్రమే జాబితాలో ఉండాలని సూచించారు.అలాగే ఫామ్ 6,7,8 లాంటి వాటిపై బీఎల్ఓ లకు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్లు, డిప్యూటీ తహసీల్దార్లు సుధా, లావణ్య, ఐదుగురు సూపర్‌వైజర్లు, 57 మంది బీఎల్వోలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజన్న మాదిగ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు రెండో వారం హైదరాబాదులో జరిగే మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయుటకు గురువారం మండలంలోని జనగాం క్రాస్‌రోడ్డులోని సూర్యాపేట నియోజకవర్గ సన్నాహక సమావేశంసీతామహాలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆగస్టు రెండో వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతంకై ప్రతి నాయకుడు గ్రామ గ్రామం కు వెళ్లి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జులై 29న సూర్యాపేట జిల్లాలో జరుగు మహాసభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టల మల్లేశ్, ఎంఎస్‌పీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ శ్రీరాములు మాదిగ, జిల్లా కో ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ, మహిళా సీనియర్ నాయకురాలు మారేపల్లి సావిత్రమాదిగ,పిడమర్తి నాగేశ్వరి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చారజి బత్తుల వెంకటరాములుమాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొజ్జవెంకన్న, నాయకులు కత్తులవిద్యాసాగర్, దైద వెంకన్న,మేడికృష్ణ, చింతలశేరి శంకర్, బొలికొండ వీరస్వామి, కొండేటి గోపి, చెరుకుపల్లి కిరణ్, చింతసాంబయ్య, మిద్దెసైదులు తదితరులు పాల్గొన్నారు.



రైతులు, కూలీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు,కూలీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో మూడోసారి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు అన్నారు.గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నందు రైతు కూలీల అడ్డాలో 500 మందికి రైతు కూలీలకు లంచ్ బ్యాగులు ఉచితంగా బహూకరించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా 24 గంటల రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం ఒక్కటేనని, రైతుల పట్ల రైతు కూలీల పట్ల అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా రైతు కూలీలందరికీ లంచ్‌బ్యాగు, క్యారేజ్ బాక్స్,వాటర్‌బాటిళ్లను పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కౌన్సిలర్లు గుండపనేని పద్మనాగేశ్వరరావు, తీపిరిశెట్టి సుశీల రాజు, జిల్లా రైతు సమన్వయ సభ్యులు రాయపూడి వెంకటనారాయణ,కంచుకొమ్మల శంకర్, ఎస్‌కె.మీరా, కుక్కడపు నాగరాజు, మైనార్టీ నాయకులు హసన్‌అలీ, బూరె కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



నిత్యం ప్రజల మధ్య ఉండేది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.గురువారం స్థానిక లక్ష్మీ నర్సింహా ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆ పార్టీ జిల్లా సమితి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశంలో 26 ప్రతిపక్ష పార్టీలు కలిసి ఇండియన్ కూటమిగా ఏర్పడడం శుభపరిణామం అన్నారు. ఏ దేశంలో లేని భిన్న నాగరికత ఆచారాలు మనదేశంలో ఉన్నాయన్నారు.హిందుత్వం పేరుతో బీజేపీ వాటిని కాలరాయడానికి చూస్తుందన్నారు.బీజేపీ బరితెగించి భిన్నత్వానికి తావు లేకుండా చేయాలని చూస్తుందన్నారు.ఒకసారి ట్రిపుల్ తలాక్ మరొకసారి ఉమ్మడి పౌరసత్వం లాంటి అంశాలను తేవడం ఆపార్టీకి అలవాటన్నారు.దేశభవిష్యత్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ దిగజారుస్తుందన్నారు.బీఆర్ఎస్‌వై, ఆర్సీపీ, టీడీపీలు ఏ కూటమిలో లేవన్నారు.జాతీయ రాజకీయాలలో సీపీఐకి కాంగ్రెస్‌తో పొత్తు ఉందన్నారు.రాష్ట్రాలలో పరిస్థితులను బట్టి బీజేపీని ఎదుర్కొనేందుకు ఇతర పార్టీలతో కలిసి పని చేసే స్వేచ్ఛ ఉందన్నారు.సీపీఐ సీట్ల పొత్తుల విషయంలో ఎవరి వద్ద భిక్షం ఎత్తదన్నారు .రాష్ట్రంలో సీపీఐ బలంగా ఉన్నచోట పోటీ చేస్తుందన్నారు.త్యాగాలతో కూడిన కమ్యూనిస్టు పార్టీలకు డబ్బులతో పని లేదన్నారు.కమ్యూనిస్టు పార్టీలకు వాటి ఎత్తులు వాటికుంటాయన్నారు.బీజేపీని పారదోలడమే ఎజెండా అన్నారు.సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడారు.సీపీఐపార్టీలో ప్రజాసంఘాలు, అనుబంధసంఘాలపై పార్టీ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు.మణిపూర్‌లో జరిగిన అల్లర్లపై ఆర్టీసీ కార్మికుల సమ్మె తదితర సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆగస్టు 7 నుండి రాష్ట్రంలో తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్న చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వుస్తెల సృజన, నాయకులు కంబాల శ్రీనివాస్, దేవర మల్లేశ్వరి,పాలకూరి బాబు, ధూళిపాల ధనుంజయనాయుడు , ఉస్తెల నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, మల్లేశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, రమేశ్, దొంతగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిని అందించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని యాదాద్రి టౌన్‌షిప్‌కు మిషన్ భగీరథ నీటిని సపరేటు పైపులైను ద్వారా ప్రతిఇంటికి తాగునీందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులురెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.యాదాద్రి టౌన్‌షిప్ వాళ్ల ఏర్పాటు చేసుకున్న పైపులైనుకు మిషన్ భగీరథ పైపులైన్ కలపడం మూలంగా నీళ్ల సక్రమంగా రావడం లేదన్నారు.మున్సిపాలిటీ వారు యాదాద్రి టౌన్‌షిప్ కు సపరేట్ పైపులైన్ ద్వారా మిషిన్ భగీరథ నీళ్ల ప్రతి ఇంటికి అందించాలని కోరారు.ఈ టౌన్‌షిప్‌లో వీధిలైట్లు లేక పోవడంతో కాలనీవాసులు వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి టౌన్ షిప్ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణరెడ్డి, ప్రధానకార్యదర్శి రంగారెడ్డి, కోశాధికారి మందడి చిత్రాంజనరెడ్డి, కార్యదర్శులు రామచంద్రరావు, సైదులు, అనిల్‌రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి



రైతులకు ప్రభుత్వం ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ వెంటనే అమలుచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల బ్యాంకులలో రైతు తీసుకున్న రుణాలకు వడ్డీల మీద వడ్డీలు పెరిగి అసలుకంటే వడ్డీలు ఎక్కువ కావడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వ్యవసాయ సీజన్‌లో రైతులకు కావాల్సిన పెట్టుబడి బ్యాంకు నుండి సకాలంలో అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పూర్తిస్థాయిలో లక్ష రూపాయల రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా హుజూర్‌నగర్ ప్రాంతంలో అటవీ హక్కుల కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.సిమెంట్ పరిశ్రమకు అప్పనంగా భూములు అప్పగించే సర్కార్ అర్హులైన గిరిజనులకు అటవీ హక్కులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధరావత్ రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండలకార్యదర్శి బాలునాయక్, మండల నాయకులు రన్‌మియా, కోటయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం జోరు వానను సైతం లెక్కచేయకుండా 15వ రోజు పంచాయతీ కార్మికులు సమ్మె కొనసాగించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సాగర్, భిక్షం, కృష్ణ, మురళి, శంకర్, రవి, రాణి, రాంబాబు, నాగ, శ్రీను, రాంబాబు, నాగరాజు, ఉప్పలయ్య, పూలమ్మ, మోహన్, సురేష్, వెంకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు వర్షంలోనూ నిరసన తెలిపారు.సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగకృష్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రణపంగవెంకన్న, నకిరేకంటినర్సయ్య, గుగ్గిల్ల ఏడుకొండలు, రవి, ఒగ్గు, మట్టయ్య, ఎల్లమ్మ, ముత్తమ్మ, సైదులు, నాగరాజు, వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ :గ్రామపంచాయతీ సిబ్బంది 15 రోజులుగా సమ్మె చేస్తున్న జీపీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చర్చకు పిలవకపోవడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ గురువారం అన్నారు.జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండలఅధ్యక్షుడు ఎస్‌కే హసన్‌మియా, వీరారెడ్డి, రవి, మైసయ్య, సైదులు, మదార్, కాశయ్య, చిన్నపంగు వెంకటి, ఆనంద్,మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, అంజిబాబు, సత్తెమ్మ, వెంకటమ్మ, రమణ,లక్ష్మీ పాల్గొన్నారు.

కోదాడరూరల్ :పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజు మాదిగ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ,సీపీఐ(ఎం) పట్టణ నాయకులు జంగపల్లి సాయికుమార్, మండల అధ్యక్షుడు ముత్తయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి లింగయ్య, కొండలు, కరీం, రామారావు, సైదులు, బాబు, ఉష, రామకృష్ణ, నరేష్, శీను, చందు, జాఫర్, సూరి, తదితరులు పాల్గొన్నారు.



వర్గ విభేదాలతో విద్యార్థులకు నష్టం

- దోస్త్, డిటెన్షన్ విధానాన్ని తీసివేయాలి
- పరీక్ష ఫీజులను తగ్గించాలి
- ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్

సమావేశంలో పలువురు వక్తలు

నవతెలంగాణ-సూర్యాపేట



మహాత్మాగాంధీ యూనివర్సిటీ అధికారుల గ్రూప్ తగాదాలు వర్గ విభేదాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం చేకూరుతుందని, యూనివర్సిటీ పాలకమండలి తమ విధానాలను మార్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.గురువారం స్థానిక సాయి గౌతమి జూనియర్ కళాశాలలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ విధివిధానాలు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, విద్యార్థి సంఘం నాయకులు లెక్చరర్లు మేధావులు పాల్గొని మాట్లాడారు.యూనివర్సిటీ అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయాలు చేసి వారి ఆధిపత్య ధోరణితో విద్యార్థులను కళాశాల యాజమాన్యాలను తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తున్నారు ఆవేదన వ్యక్తం చేశారు.డిటెన్షన్ విధానంతో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని తక్షణమే డిటెన్షన్ విధానాన్ని తీసివేయాలని కోరారు. యూనివర్సిటీ తీసుకొచ్చిన దోస్త్ తో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సరైన సమయానికి ఆన్లైన్ చేసుకోలేక నష్ట పోతున్నారని వెంటనే దోస్త్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పరీక్ష పత్రాల వాల్యూవేషన్ సరిగా జరగడం లేదని మెరిట్ స్టూడెంట్స్ ని కూడా ఫెయిల్ చేయడంతో విద్యార్థులు మనోవేదన గురవుతున్నారన్నారు. సెమిస్టర్, సప్లమెంటరీ ఫీజుల రూపంలో విద్యార్థులను పీడించడం సరికాదన్నారు.వెంటనే పరీక్ష ఫీజులను తగ్గించాలన్నారు.అర్హత లేని అధ్యాపకులు యూనివర్సిటీలో తిష్ట వేసి, తరగతులు బోధించకుండా యూనివర్సిటీని భ్రష్టు పట్టిస్తున్నారని, పై అధికారులు కాసులకు కక్కుర్తి పడి వీరికి అండగా ఉండటం సరైనది కాదన్నారు.31 మంది అధ్యాపక అక్రమ రిక్రూట్మెంట్‌పై సమగ్ర విచారణ జరపాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘం నాయకులు, లెక్చరర్లు.. తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి,వి.శంకర్, సురేష్, బానోత్ వినోద్, మైలారిశెట్టి సైదారావు, త్యాగరాజు, రాజశేఖర్,రవి, శర్మ తండ రమేష్,గోపీనాథ్, వెంకటరమణ, మల్లేశం, భాష్యంగా సునీల్, తాళ్ల వినయ్,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

బజారయ్య కుటుంబానికి మంత్రి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు దొంగరి బజారయ్యా (భిక్షమయ్య) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గురువారం వారి గృహానికి విచ్చేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి బజారయ్య చేసిన సేవలు మరువలేనిదన్నారు.పార్టీ కార్యక్రమాలలో చాలా చురుగ్గా పాల్గొనే వారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, ధరావత్ భిక్షంనాయక్, రేచల్ నాగేందర్ నాయక్, జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, జడవీరయ్య, దొంగరి భద్రయ్య, బిట్టు కోటయ్య, ఆర్తి శ్రీను, చెరుకుపల్లి శ్రీనివాస్, ఎరుకలి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు- మన బడి కార్యక్రమం కింద నిధులు కేటాయించి పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులను నేలకొల్పేందుకు కృషి చేస్తుందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.గురువారం మండలపరిధిలోని వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద రూ.22 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్యవైద్యరంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దీనిలో భాగంగానే విద్యారంగానికి నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓభీంసింగ్, ఎంఈఓ లింగయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టపల్లి కవితకుమార్ పాల్గొన్నారు.



ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-మద్దిరాల

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని రెడ్డిగూడెంతో పాటు మండలకేంద్రంలో రూ.40 లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతి పల్లెల్లో పల్లె దవఖానలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.అనంతరం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు.అనంతరం మండలకేంద్రంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్ మందులషాపును ప్రారంభించారు.కాంగ్రెస్‌కు చెందిన కొంతమంది నాయకులు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షులు ఎస్ ఏ.రజాక్, జిల్లా నాయకులు యుగంధర్, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి,తహసీల్దార్ అమీన్‌సింగ్, డాక్టర్ ఆశ్రిత, డాక్టర్ కరుణాసాగర్, సర్పంచులు బరపటి ఉపేందర్,ఎస్ఏ ఇంతియాజ్, కాతున్ రజాక్, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత శ్రావణ్‌కుమార్, మధుసూదన్‌రావు, ఉపసర్పంచ్ మల్యాల నర్సయ్య, పాలబిందెల శ్రీనివాస్, వలపు రమేష్, నరేష్ పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను వెనక్కు తీసుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్: రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతు వేదికలో రైతుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్‌దేనన్నారు.రైతులతో పెట్టుకున్న వాళ్లకు డిపాజిట్లు కూడా రావన్నారు. రైతులను వ్యతిరేకించే కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం సాగు నీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలోనే రైతులు మంచి పంటలు పండిస్తూ సుఖసంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు.ఈ కాంగ్రెసోళ్లు రైతుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అంటేనే కటిక చీకటి అని ఆయన అన్నారు.రైతులకు 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్‌ను బొందపెట్టామన్నారు.రాష్ట్ర సర్కారు వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని, 3 గంటలు వద్దు 3 పంటలు కావాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రైతుల హర్షధ్వానాల మధ్య ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు,మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ కాసాని శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు ఆనంతు సైదయ్య, గణపవరం సర్పంచ్ విజయ కిరణ్, దేవాలయచైర్మెన్ నర్సింహారావు, సొసైటీ డైరెక్టర్లు,నాయకులు, గంట శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సతీష్, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు పాపారావు, కొండ సైదులు, పాపారావు, రాజు, జిల్లా బోస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్యాపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి

సూర్యాపేటరూరల్:మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం ప్రజలపై పడే ప్రమాదం ఉన్నందున సూర్యాపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో సూచించారు.విద్యుత్‌స్తంభాలకు ,ట్రాన్స్‌ఫార్మర్లకు చుట్టుపక్కల నివసిస్తున్న వారు, రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాల పక్కగా వెళ్తున్న పాదచారులు, వాహనదారులు జాగ్రత చూసుకొని వెళ్లాలని తెలిపారు.అదేవిధంగా మూగజీవాలను అటువైపుగా వెళ్లకుండా కాపాడుకోవాలని చెప్పారు.ఇంకా పంట పొలాల చేల వైపు వెళ్తున్న రైతులు కూలీలు ఉపాధి హామీ పనులు చేసేవారు, వరాల మీద మట్టి దిబ్బల పైన బురద రోడ్ల పైన జారి పడకుండా చూసుకోవాలని తెలిపారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్లో పెద్దదైన మూసీనది పూర్తిగా నిండిపోయి నిండుకుండలా ఉన్నందున ఇటీవల నీటిని లోతట్టు ప్రాంతాలకు విడుదల చేసిన సంగతి తెలిసిందేనన్నారు.కాగా మూసీప్రాజెక్టును పరివాహక ప్రాంతాన్ని చూసేందుకు వస్తున్న యాత్రికులు అదేవిధంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



సీపీఐలో చేరిక

తిరుమలగిరి:తిరుమలగిరి మండలం తొండ గ్రామపంచాయతీ రెండో వార్డుసభ్యులు ఎల్లాంల కొమురెల్లి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి సీపీఐలో గురువారం చేరారు.అనంతరం సీపీఐ రాష్ట్ర నాయకులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎల్లాంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, ఎండీ ఎక్బల్, ఫయాజ్,అశోక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

చివ్వెంల : మండలంలో(18-6-2024) లోపు నూతనంగా రైతు పట్టాబుక్కు వచ్చిన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయఅధికారి ఆశాకుమారి తెలిపారు.గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.18నుంచి 59 ఏండ్లు ఉన్న వారంతంతా రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతువేదికకు రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తుఫారం, పట్టాదారు పాసుబుక్కు, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డ్ జిరాక్స్‌ను ఏఈఓలకు వచ్చి నమోదు చేసుకోవాలన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని ధర్నా

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలంలో కొలనుపాక గ్రామ పరిధిలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఇన్‌చార్జి బండారి రవివర్ధన్, జిల్లా అధ్యక్షులు ఉప్పల జంగీర్ మాట్లాడారు. బీఆర్ఎస్ బ్రిడ్జిలు నిర్మాణం చేయడంలోవిఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చాల మహేష్ , కార్యనిర్వాహక కార్యదర్శి అన్నపట్ల బాలస్వామి , జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన పాండు , జిల్లా మహిళ కన్వీనర్ పసునది సంతోష , నియోజకవర్గ ఇంచార్జీ శ్రీశైలం గౌడ్ ,ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరి సుధాకర్ , నియోజకవర్గ కోశాధికారి చింతకింది సోమఋషి , తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ - భువనగిరి

గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. సొంత స్థలం కలిగి ఇల్లు లేనటువంటి నిరుపేదలకు ఇంటిని నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో వికలాంగులకు రిజర్వేషన్ లేకపోవడం బాధాకరమని తెలిపారు. వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, 2016 ఆర్పిడిచట్టం సెక్షన్ 24 ప్రకారం అదనంగా 25శాతం చెల్లించాలని కోరారు.

కురుస్తున్న ముసురు

- తడుస్తున్న పొలాలు
- జోరుగా సాగుతున్న వరి నాటు పనులు
- జిల్లాలో 59,374 ఎకరాలలో వారి నాట్లు పూర్తి
- లక్ష ఎకరాలలో వరి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత మూడు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు మెట్ట పంటలకు, వరి నాటు పనులకు చాలా ఉపయోగకరంగా ఉందని రైతులు అంటున్నారు. ఈ సీజన్లో గత నెల నుంచి రెండు నెలలుగా వర్షాలు పడకపోవడంతో రైతులు కొంత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముసురు కురవడంతో వరి నాటి పనులు గ్రామాలలో జోరుగా కొనసాగుతున్నాయి. పత్తికూలి రోజుకు 300 రూపాయలు, నాటు సాధారణ కూలి 400 రూపాయలు, కంప గుత్తా కులి 500 నుంచి రోజుకు 600 రూపాయలు మహిళలు సంపాదిస్తుండగా, పురుషులు వరాలు తీయడానికి ఒక రోజుకు 800 రూపాయలు తీసుకుంటున్నారు.



జిల్లాలో పంటల సాగు వివరాలు....

యాదాద్రి భువనగిరి జిల్లాలో గత సంవత్సరం రికార్డు స్థాయిలో వరి సాగుచేగా ప్రస్తుతం 59,374 ఎకరాలలో వరిని సాగు చేశారు. కేవలం 25 శాతం కూడా వరి పంటను సాగు చేయలేదు. వర్షాలు పడకపోవడంతో ఈసారి సాగు విస్తీర్ణం తగ్గింది. కాగా గత మూడు నాలుగు రోజుల కురుస్తున్న తేలికపాటి వర్షాలతో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 72,625 ఎకరాలలో పత్తి పంటను, 67 ఎకరాలలో కందులు, 1653 ఎకరాలలో పండ్లు కూరగాయలను సాగు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతుండగా, 1,62,000 ఎకరాలలో సాగు చేయాల్సి ఉండే అధికారులు అంచనా వేస్తున్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు...

జూలై నెలలో 7010 మెట్రిక్ టన్నుల యరియాకు 9584 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు, 3575 మెట్రిక్ టన్నుల డిఏపి కిగాను 1972 మెట్రిక్ టన్నుల యూరియా , పొటాషియం1062 మెట్రిక్ టన్ను లు గాని 344 పెట్టి టన్నులు అందుబాటులో ఉంది. కాంప్లెక్స్ ఎరువులు 4925 మెట్రిక్ టన్నులకు గాను 6016 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

జిల్లాలో వర్షపాతం వివరాలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షపాతం వివరాలను పరిశీలిస్తే బొమ్మలరామారంలో 50.8 మిల్లీమీటర్లు , యాదగిరిగుట్టలో 40.8, పోచంపల్లిలో 38.0, భువనగిరిలో 37.0, ఆలేరులో 34.8, బీబీనగర్లో 33.3, బొమ్మలరామారంలో 33.0, రాజాపేట లో 27.0, మోటకొండూరులో 25.5, రాజాపేట లో 22.3, వలిగొండలో 19.5, రామన్నపేటలో 17.5, చౌటుప్పల్ లో 16.8, వలిగొండలో 15.5, మోత్కూరులో 12.5, ఆత్మకూరులో 11.8, గుండాలలో 8.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రజలను మోసం చేయడానికే
బీసీ గళం ఎత్తుకున్న బీఆర్ఎస్

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి ప్రజలను మోసం చేయడానికే బీసీ గళం ఎత్తుకుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీర్ల ఐలయ్య మండిపడ్డారు. గురువారం పట్టణకేంద్రంలో ఆయన నివాసంలో విలేకరులతో మాట్లడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీలను అణచివేసిన పార్టీ బీఆర్ఎస్అన్నారు. దేశంలో, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వైపు బీసీలు, మంత్రులు వస్తున్నారని ఈ అక్కస్సుతో బద్నాం చేస్తున్నారన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన మొదటగానే పొన్నాల లక్ష్మయ్యను, మధు యాష్కీ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, మహేష్‌గౌడ్‌లను మంచి స్థానాల్లో నియమించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దళితులకు ఉప ముఖ్యమంత్రి ఇస్తే ఓర్వని మీరు, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసారని మండిపడ్డారు. ఎస్టీ, బీసీలకు ఎన్నో సబ్ ప్లాన్స్ తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీసీలను దూరం చేయడానికి కేసీఆర్ ఆడుతున్న కొత్త నాటకమని దుయ్యబట్టారు. బీసీ,ఎస్టీ,ఎస్సీ లు ఏకమై వచ్చే ఎలక్షన్స్ లో కేసీఆర్ కు గోరి కడుతారని హెచ్చరించారు. ఎన్ని నాటకాలు చేసినా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి నేతృత్వంలో తెలంగాణ లో కాంగ్రెస్ జెండా ఎగురువేసి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

మోకాళ్లపై జీపీ కార్మికుల నిరసన



నవతెలంగాణ- బీబీనగర్

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. కార్మికులు వర్షంలోనూ మోకాళ్లపై నిలబడి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ వారికి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలనుత్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీవర్కర్స యూనియూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్లు పొట్ట యాదమ్మ, నాయకులు పాశం బాలయ్య, మంద యాదగిరి, కార్యదర్శి సిల్వర్ రమేష్, బానోతు గోవింద్, తిక్క యాదగిరి, బొమ్మనోళ్ల పోచయ్య, పొట్ట నరసింహ, పొట్ట రవి, పబ్బతి అండాలు, బానోతు చంద్రభాను, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం



15వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బండారి రవివర్ధన్, జిల్లా అధ్యక్షులు ఉప్పల జాంగిర్ మద్దతు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాండు ,జిల్లా మహిళా కన్వీనర్ సంతోష, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీశైలం, మండల అధ్యక్షుడు సంగి నవీన్, ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టప్రా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్, ప్రయివేటు హాస్పిటల్స్ లో ఈహెచ్ఎస్ కార్డులు చెల్లింపు కావాలని, ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ అందజేయాలని, సిపిఎస్ విధానం రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి రాజయ్య, బాల నర్సయ్య , బాలేశ్వర్, యాదగిరి జగన్మోహన్, నరసయ్య లక్ష్మీనారాయణ ,రామ నరసయ్య, శ్రవణ్ కుమార్, కోశాధికారి బుగ్గయ్య పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై అవగాహన కల్పిస్తాం

- కలెక్టర్ పమేలా సత్పతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) లపై అందరికీ అవగాహన కల్పించనున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన సంచార ప్రదర్శన (మొబైల్ వాహనం) రథాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్స్‌ల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో మొత్తం మూడు ఈవీఎం అవగాహనా కేంద్రాలను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ అవగాహనా కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి తహసీల్దార్ వెంకటరెడ్డి, రాజకీయ ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బంటు రామచంద్రయ్య, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వరా చారి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు



బిక్షమయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన పురస్కరించుకొని గురువారంసచివాలయంలో రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నివాసం వద్ద అభిమానుల సమక్షంలో, కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిక్షమయ్యను కలిసిన మాజీ జెడ్పీటీసీ

ఆలేరురూరల్ : ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆలేరు మాజీ జెడ్పీటీసీ బోట్ల పరమేశ్వర్ గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులైన వృత్తిదారులందరికీ లక్ష ఆర్థిక సహాయం అందించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



అర్హులైన వృత్తిదారులందరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఇద్రిస్‌అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం గత నెలలో బీసీలు వృత్తిదారులకు కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని దరఖాస్తులు ఆహ్వానించిందని తెలిపారు. బీసీ కులాలలోని అనేకమంది పేదలు వృత్తిదారుల యూనిట్ల కోసం, పనిముట్ల కోసం నిరుద్యోగ యువత పోటీపడి దరఖాస్తులు చేశారని, అర్హులైన లబ్దిదారులను గుర్తించి లక్ష రూపాయలు మంజూరు చేయాలని కోరారు. వార్డుల్లో సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ంఘం పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ ,నాయకులు వడ్డేమాన్ విప్లవ్, మొరుగాడి మౌర్య,గాడిపెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం కోసం స్థల పరిశీలన

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని సూరపల్లి గ్రామం పోచంపల్లి మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామాలను మీదుగా మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి గురువారం పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్థల పరిశీలన చేశారు. 2018లోఎన్నికల ప్రచారంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా మూసినదిపై బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించగా, ఇటీవల రూ.2.25 కోట్లకు బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. అధికారులు మూసినదిపై నిర్మాణం చేపట్టనున్న బ్రిడ్జి కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో పిఆర్ డీఈ గిరిధర్, సర్పంచ్ బొడ్డు లక్ష్మి మైసయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సర్పంచ్ కునూరు ఆంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షులు హేలవత్ రెడ్డినాయక్, కొండూరి సత్యానారయణ గౌడ్, నాయకులు కేతావత్ సుధాకర్ నాయక్, తిరుపతి నాయక్, కంది శంకరయ్య, మద్ది సత్తిరెడ్డి, పచ్చిమట్ల శ్రీనివాస్, ముడుపు అనంతరెడ్డి, తేజావత్ లాలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మోత్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసిఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారు.త్వరలోనే అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ, బొడిగె శ్రీహరి, పంగ నర్సింగరావు, కూరెళ్ల వెంకటేష్, ఈదునూరి కృష్ణ, ఎండి.షాకీర్, కూరెళ్ల విష్ణు, అవిశెట్టి యాదగిరి, జిట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం పట్టు వీడాలి

నవ తెలంగాణ-మోత్కూరు



గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనకు, స్వచ్ఛత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతీ కార్మికులున్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం పట్టు వీడాలని, వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 15 రోజులుగాసమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకో కపోవడం బాధాకరమన్నారు. గ్రామపంచాయతీల్లో దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలే ఎక్కువగా పని చేస్తున్నారన్నారు. వారి కష్టానికి తగిన విధంగా వారికి వేతనాలు కూడా లేవని, ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. జీవో 60 ద్వారా కార్మికులకు కనీస వేతనం రూ.19500 ఇవ్వాల్సి ఉండగా రూ.9500మాత్రమే ఇస్తున్నారని, మూడు, నాలుగు నెలలు గడిచినా వారికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వడం వెంటనే లేదన్నారు. వేతనాలు పెంచకపోగా పనిభారం పెంచడానికి జీవో 51 మల్టీపర్పస్ ఈ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



గ్రామస్తులు, విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చౌట వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ తెలిపారు. గురువారం మండలపరిధిలోని నేలపట్ల గ్రామంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారు రూ.7,70,191తో ఏర్పాటుచేసిన గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలు, విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ అందిస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ భవనంపైన నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరంగం అంబాలు, వార్డుసభ్యులు గంజి లింగేశ్, పిల్లలమర్రి లలిత, తడక స్వాతి, బుట్టి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పాలమాకుల యాదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మణి, సింగిల్‌విండో డైరెక్టర్ పబ్బతి వెంకటయ్యగౌడ్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ- రామన్నపేట

తాటిచెట్టుపై నుండి జారిపడడంతో గీతకార్మికుడు మృతిచెందిన సంఘటన గురువారం మండలంలోని నీర్నేముల గ్రామంలోజరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన సుర్వి లింగస్వామి గౌడ్ (47) గురువారం గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో తాటి చెట్టు ఎక్కి మేర పెడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టుపక్కల వారు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

లింగస్వామి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కి మెరపెడుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన సుర్వి లింగస్వామి గౌడ్ భౌతికకాయాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు మద్దెల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సందర్శించి నివాళులర్పించారు. లింగస్వామి గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.

విద్యుత్ తీగలు తగిలి రెండు పాడి గేదెలు మృతి

ఆలేరు రూరల్: ప్రమాదవశత్తు విద్యుత్ తీగలు తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గురువారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన రైతు గాజుల ఆంజనేయులు రెండు పాడి గేదెలు వాగు ఒడ్డుకు నిత్యం చెట్టుకు కట్టేసేవారు కానీ కరెంట్ తీగలు కిందికి ఉండడంతో వాగు అకస్మాత్తుగా రావడంతో గేదెలు పక్కకు జరగబోయే తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.వాటి విలువ 1,70,000 ఉంటుంది.వాటికి ప్రభుత్వం పారితోషకం చెల్లించాలని గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపి రెడ్డి ,పాల సెంటర్ చైర్మెన్ దార సురేష్, నాయకులు కోటగిరి శ్రీధర్ ,కట్కూరి గోపి, కొంతం సందీప్ ,రాజు ,అచ్చినీ బిక్షపతి కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు గురువారం గ్రామంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. 33 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు దామోదర్‌రెడ్డి, రామ్‌శెట్టి, విద్యార్థులు కొలను మధుసూదన్, పనుమటి జంగారెడ్డి, మెట్టు రామచంద్రారెడ్డి, పర్వతాలు, రాజు, బకనగారి జంగయ్య, తొర్పునూరి శ్రీకాంత్‌గౌడ్, దామోదర్‌గౌడ్, సోమ పద్మ, వాణి, పర్విన్ సుల్తానా, బాలమణి, కవిత పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్:చౌటుప్పల్ మండలపరిధిలోని జైకేసారం గ్రామానికి చెందిన బోదాసు అనిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. జైకేసారం గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2007 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన రూ.26వేలను గురువారం అనిత పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సైదులు, అన్నం రాముడు, ఎడ్ల శ్రీను, బోదాసు అశోక్, గంగదేవి సైదులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ, బహదూర్‌పేట, సాయి గూడెం, సోమరాజు బావి, కమ్మగూడం, రెడ్డి గూడెం, రంగనాయకుల వీధి, పెద్దమ్మ వాడ, ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని , పురపాలక కమిషనర్ చక్రపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతవరణ శాఖ నేటి నుండి 3 రోజుల వరకు భారీ నుండి అతి భారీవర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. పట్టణ ప్రజలందరు ఇళ్లలోనే ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రాకుడదని సూచించారు. సహాయం కోసం మున్సిపల్ అత్యవసర నెంబర్లు, 6300487155, 6281401 700, సంప్రదించలని పేర్కొన్నారు.

వాగుల వద్ద ముందస్తు చర్యలు చేపట్టాలి

రాజాపేట:ఇటీవల కురుస్తున్న వర్షాలకు రాజపేట మండల పరిసర గ్రామీణ ప్రాంతాలలో గల చెరువులు నిండి వాగులు పొంగిపొర్లుతున్నందున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాగులు దాటేటప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వెంటనే అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీబోడ్డుల నగేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వెంకటాపురం వాగు, కుర్రారం వాగు, బేగంపేట వాగు, పొట్టి మర్రి వాగు, పారుపల్లి వాగు, నమిలే వాగు పాదాచార్లు నడవలేని విధంగా వాహన రాకపోకలకు వీలు లేని విధంగా ఉప్పొంగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారంగా హై లెవెల్ వే బ్రిడ్జిల నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నరేష్ , ప్రవీణ్ కుమార్, మహేష్ ,రాజు తదితరులు ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో నేడు మ్యాక్స్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఎంబిబిఎస్ క్రిటికల్ కేర్ ఫిజీషియన్,డయాబెటాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ శిబిరంలో షుగర్, బిపి, థైరాయిడ్, గుండె జబ్బులు, చాతినొప్పి, ఫిట్స్, మలేరియా, టిబి, కీళ్లవాతం, ఆయాసం వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కరీంనగర్ పట్టణంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర 3వ మహాసభ కు అంగన్వాడి టీచర్లు, హెల్పరులు, మిని టీచర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్న జయప్రదం చేయాలని కోరారు.

ఎక్కడైనా ఒకే చోట ఓటుహక్కు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారత రాజ్యాంగం ప్రకారం 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఎక్కడైనా ఒకే చోట మాత్రమే ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవచ్చని రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకోవడం ఇకపై కుదరదని తహసీల్దార్ పులి సైదులు గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని సూచించారు. రెండు చోట్ల ఓటు నమోదై ఉంటే ఓటరు తమకు నచ్చిన ప్రాంతంలో ఒక ఓటును ఉంచుకొని మరో ప్రాంతంలో తొలగించేందుకు ఫామ్ 6 ద్వారా ధ్రువీకరణ పత్రం సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి శిక్షణ అధికారులు, గిర్దవర్ తరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం ప్రదర్శన కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటర్లకు అవగాహన కలిగించడానికి ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రారంభించారు. గురువారం కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు - 2023 దృష్ట్యా ఈవీఎం, వివి ప్యాట్ ల పై ఓటర్లకు అవగాహన కలిగించడానికి ఈవీఎంల ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈవీఎం అంటే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ అని. ఈ మిషన్ ఓట్లు వేయడానికి, ఓట్ల లెక్కించడానికి ఉపయోగిస్తారని అన్నారు. ఈవీఎం రెండు యూనిట్లైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లతో అనుసంధానం చేస్తారన్నారు. మిషన్ లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు లేదా గుర్తుల పక్కన ఉన్న బటన్ నొక్కి ఓటు హక్కును ఉపయోగించుకుంటారని తెలిపారు. వివిపాట్ అంటే ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ అన్నారు. డెమో ఈవిఎం యంత్రం పై ఓటు వేసే విధానాన్ని స్వయంగా బ్యాలెట్ పై అదనపు కలెక్టర్ ఓటు వేసి చూపించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతీలాల్,కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డి.టి. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మర్రిగూడ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని వట్టిపల్లి చౌరస్తా వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పరశురామ్ గౌడ్,జిల్లా కిశోర్,రాజేంద్ర నాయక్, సిలువేరు వెంకటేష్, జమ్ము వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, గ్యార యాదగిరి, పోనగోటి మహేష్, పంగ యాదయ్య, పగడాల నగేష్,నిమ్మరసు రాజు యాదవ్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాంసింగ్

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ మండలానికి చెందిన కొర్ర రాంసింగ్‌నాయక్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి,రాష్ట్ర ఇన్‌చార్జి సురభి గురువారం ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రాంసింగ్‌నాయక్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న బూత్ జోడో యూత్ జోడో,రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్,డోర్ టూ డోర్ కార్యక్రమంలో చురుకుగా పనిచేసిన కారణంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు తెలిపారు.తనపై నమ్మకంతో నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి,మాజీ మంత్రి జానారెడ్డికి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి, ఇన్‌చార్జి సురభిలకు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను హత్యచేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మణిపూర్‌లో పట్టపగలు కుకీ తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడి ఇద్దర్ని హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడుతూ మహిళల ప్రైవేటు భాగాలను తాకుతూ పైశాచిక ఆనందం పొందిన నరరూప రాక్షసులను వదిలిపెట్టవద్దన్నారు.ఇద్దరు మహిళలపై జరిగిన అమానవీయఘటన ఇది అని,140 కోట్ల మంది భారతీయులు సిగ్గు పడేలా చేసిన ఇలాంటి వెధవలను ఎన్‌కౌంటర్ చేసినా తప్పేమీ లేదన్నారు.ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ స్పందించాలని కోరారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీని పట్టణంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు జాతీయ విద్యా విధానం2020 ను రద్దుచేసి పీఆర్సీని కమిటీని నియమించాలన్నారు.అదేవిధంగా జులై ఒకటి నుండి ఐఆర్ ప్రకటించి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించి 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలంటూ పట్టణంలో భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు సీహెచ్.భిక్షం, యూ.శ్రీనివాస్‌రెడ్డి, రామనరసయ్య, నాగేశ్వరరావు, మండవ ఉపేందర్, పిచ్చయ్య, మోతీలాల్, సైదులు, బాబు, ఆంజనేయులు, కిషోర్ బాబు, సుధాకర్, మాతంగి శ్రీనివాస్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.





ఓటరు నమోదుకు పార్టీల ప్రతినిధులు ప్రోత్సహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

18 ఏండ్లు నిండిన అర్హత గల యువతీ, యువకులను ఓటర్లుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రోత్సహించాలని కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓట్ల నమోదుపై అవగాహన కలిగించవలసిందిగా సూచించారు. ప్రతి బూత్ కు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, నర్సిరెడ్డి (సిపిఎం), బక్క పిచ్చయ్య (టిఆర్ఎస్), పోతేపాక లింగస్వామి (బీజేపీ), వంటేపాక యాదగిరి (బీఎస్పీ), బి. మల్లికార్జున్ (టిడిపి), సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి,ఎన్నికల డి.టి. విజయ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి వాయిదా

దామరచర్ల: వర్షాల కారణంగా ఈ నెల 21న గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో జరగనున్న కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేశామని సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తదుపరి తేదీ ప్రకటించే వరకు కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు.సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను కొనసాగించాలని కోరారు.

దర్గా నిర్మాణానికి రూ.10వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలో పునర్నిర్మిస్తున్న దర్గా నిర్మాణానికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్‌నాయక్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బల్మూరి లక్ష్మయ్య, మైనారిటీ సెల్‌అధ్యక్షుడు పీర్ మొహమ్మద్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అవుల మల్లేశ్, సీనియర్ నాయకులు పోల వెంకటేష్, ఎదుర్ల ఆనంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లగంతుల శివ, ఎన్ఎస్‌యూఐ నాయకులు పృథ్వీ, నిర్వాహకులు రెనయ్య, నాగోజి, సత్తయ్య నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

యువత వివిధ రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

యువత స్వశక్తితో ఎదగాలని, ప్రభుత్వ ఉద్యోగం రాలేదని, ఎవరో ఏదో చేస్తారని ఆశించకుండా ప్రతి ఒక్కరూ వివిధ రంగంలో రాణించాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్టూడియోను వారు ప్రారంభించారు. వినియోగదారులకు నాణ్యమైన ఫొటో ఆల్బమ్స్, వీడియోస్ అందజేయాలన్నారు.చేసే పనిలో ఉన్నతంగా రాణించాలనిన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, స్టూడియో యజమాని బండి అనిల్‌రెడ్డి, స్వాతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు, పర్వతం శ్రీధర్, ఫొటో స్టూడియో,కర్నాకరాచారి, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి,ఎస్‌పాల్‌రెడ్డి, ఫొటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన కాటగోని ముత్యాలు అనారోగ్యం కారణంగా గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలువగా ముందస్తు వైద్య ఖర్చులు నిమిత్తం రూ.లక్ష ఎల్ఓసీని ముత్యాలుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాక నగేష్‌యాదవ్, కాటగోని రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-చండూరు

నూతనంగా ఏర్పడిన గట్టుప్పల మండలంలో కలిసిన నామపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న పటికీ గ్రామంలో పాఠశాలను ఏ ఒక్క ప్రజా ప్రతినిధి, ప్రభుత్వ అధికారులు గాని పట్టించుకోకపోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాల సకల పాఠశాలలో మంచి నీటి ట్యాంక్ పని చేయక పోవడంతో విద్యార్థుల తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సరైన మూత్రశాలలు లేక పోవడంతో ఆరు బయటకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. మధ్యాహ్న భోజనం కోసం నిర్మించిన వంటగది సగంలోనే



ఆగిపోయి శిథిలావస్థకు చేరుకుంది. వంట చేయాలంటే ఏజెన్సీ మహిళలకు ఆరుబయటే దిక్కు. వర్షం వస్తే స్టోర్ రూమే గతిగా మారింది. పాఠశాల ప్రాంగణంలో చెత్త, చెదారం, కంపుతో కూడుకుని, పాములు సైతం పాఠశాల లోకి రావడంతో విద్యార్థులు పాఠశాలకు రావాలంటేనే జంకుతున్నారు. వర్షం వస్తే పాఠశాల ముందు ఒక చెరువును తలపించే నీటికుంట ఏర్పడి పాఠశాల ప్రాంగణం అంతా బురద మయంగా మారుతుంది. గురువారం జనసేన కార్యకర్తలు పరిశీలించారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించి, మరమత్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల మోజేష్, ఐతరాజు మహేష్, భీమనపల్లి పవన్, పెద్ద గాని అనిల్, జనగాం కిరణ్, సురిగి లింగస్వామి, ముత్యాల గణేష్, అప్పం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు

నవతెలంగాణ-చివ్వెంల

అక్రమ అరెస్టులు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదని బీజేపీ మండల అధ్యక్షుడు పేరాల లక్ష్మణ్‌రావు అన్నారు.గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చలో బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలనకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కొణతం అప్పిరెడ్డి, ధరావత్ శ్రీనునాయక్, బిట్టు నాగ రాజు, రామకృష్ణ, జానునాయక్, వెంకటాచారి ఉన్నారు.

నాగారం : బీజేపీ మండలనాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు మొల్కపురి చిరంజీవిగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల బాలకృష్ణ, అనంతుల సోమేశ్‌గౌడ్ ఉన్నారు.

డిండి : మండలంలో బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి సిన్నార్ సైదా, మండల ఉపాధ్యక్షులు వావిళ్ళ అంజియాదవ్, మాదమోని అమృత్, నోముల సాయియాదవ్ తదితరులు ఉన్నారు.

నాంపల్లి : బీజేపీ కార్యకర్తలు, నాయకులు బాటసింగారం చేరుకోకుండా పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు పూల వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగారపుగిరి ముదిరాజ్, కర్నాటి సాంబశివ, గాదెపాక నాగరాజు, యాదయ్య, పూల చిన్న వెంకటయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో పగిళ్ల లింగస్వామి, రాజేందర్ నాయక్,కొడాలవెంకటరెడ్డి,కొడాల అల్వాల్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మెండు దీపికా రెడ్డి, నరేష్, శ్రీకాంత్,రాంబాబు,సాయి,రమేష్,శేఖర్ ఉన్నారు.

నకిరేకల్ : పేదోడి సొంతింటి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ బీజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన కోసం వస్తున్న సందర్భంగా బా టసింగారం వెళ్లకుండా గురువారం నకిరేకల్ పోలీసులు తెల్లవారుజామున 3 గంటలకు ఇండ్లలోకే వచ్చి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పలస శ్రీను గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, పట్టణ ఉపాధ్యక్షులు నారగోని వెంకటేశ్వర్లు, పెండెం చంద్రమోహన్, కొలారి జానయ్య, గట్టు శ్రీకాంత్, జాల వెంకన్న చెనగని రాములు ఉన్నారు.

విద్యార్థుల ఎంపిక పూర్తి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియను అధికారులు గురువారం నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ హాజరై విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఒకటవ తరగతిలో ప్రవేశాల కోసం 134 సీట్లకు గాను 339 దరఖాస్తులు వచ్చాయి. వివిధ కారణాల చేత 15 దరఖాస్తులు తిరస్కరించబడగా ఉన్న దరఖాస్తులలో డ్రా ద్వారా 134 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం 135 సీట్లకు గాను 461 దరఖాస్తులు రాగా అందులో ఐదు దరఖాస్తులు తిరస్కరించబడగా మిగిలిన దరఖాస్తులను డ్రా తీసి విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ గోపాలకృష్ణ, కార్యాలయ సిబ్బంది వేదమని, క్రాంతి, కిషోర్, మురళి, రాములు,తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న గుడికి విరాళం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని అరూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న గుడికి కుంభం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన రూ.2లక్షలవిరాళాన్ని గురువారం మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య చేతుల మీదుగా అందజేశారు. పాత గ్రామ గుడికి లక్ష యాభై వేల రూపాయలు, బద్దం రామకృష్ణారెడ్డి కాలనీకి 50వేల రూపాయలు గుడికి సంబంధించిన పెద్ద మనుషులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి ,ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్, మాజీ సర్పంచులు దానయ్య, చంద్రయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

నవతెలంగాణ-దేవరకొండ

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండల తాటికోల్ గ్రామ రైతు వేదికలో జరిగిన రైతుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు . తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉందన్నారు.సీఎం కేసీఆర్ పాలన దక్షతతో వ్యవసాయ రంగం గొప్ప అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. పూర్తిస్థాయిలో కరెంట్ ఇవ్వడం, వ్యవసాయనికి పెట్టుబడి సాయంగా రైతు బంధు,సాగునీటిని అందించడం వల్లనే సంవత్సరానికి రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు . మూడు పంటలకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చే బిఆర్ యస్ పార్టీ కావాలనో , కేవలం మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలనో ఆలోచన చెయ్యాలని సూచించారు.జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైస్ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల అధ్యక్షులు టీవీఎన్.రెడ్డి, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షుడు నేనావత్ శ్రీను,బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,ఎంపీటీసీ జూలూరు ఉత్తరమ్మ,పల్స కటంగౌడ్,జూలూరు గిరిప్రసాద్,ఎటెలి పార్వతయ్య,బొడ్డుపల్లి కృష్ణ, చాట్ల రాములు,గౌని సత్యనారాయణ,నోముల యాదయ్య, ఎరుకల లక్ష్మీనారాయణ,జూలూరు రమేష్,రమావత్ శ్రీను, ముదిగొండ హరిదాస్,మాదనమోని మల్లయ్య, మైనంపల్లి ప్రవీణ్,మున్న పాల్గొన్నారు.

అర్హులందర్ని ఓటర్లుగా నమోదు చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

అర్హులందర్ని ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు.గురువారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సూపర్వైజర్లకు,బీఎల్ఓలకు ఓటర్ల నమోదు జాబితా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎన్నికల డీటీ శ్రీకాంత్, జలంధర్, కర్నాకర్, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు శిక్షణ

నవతెలంగాణ-చండూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాను ఆధునికీకరణ చేయడంలో బీఎల్ఓలకు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అర్చన రెడ్డి మాట్లాడుతూ బీఎల్ఓలు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా సవరించాలని,అలా సవరించే క్రమంలో ఎక్కడ తమ స్వంత నిర్ణయాలు తీసుకోకుండా ప్రతిదానికి ఆధారాలు స్వీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలెక్షన్ డిటి దీపక్ , డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్,మాస్టర్ ట్రైనర్లు యం. వెంకటేశ్వర్లు, పి. యాదయ్య, జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్‌లో చేరుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు హెచ్చరించారు.గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు తమ పబ్బం గడుపుకునేందుకు తాను, శశిధర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని మీడియా ద్వారా నియోజకవర్గ ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారని, అసత్య ప్రచారాలు మానుకోవాలని ఘాటుగా స్పందించారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసం పార్టీ మారుతున్నామనే విషయాన్ని తెరమీదకి తెస్తున్నారని తెలిపారు. ఈ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం మొదలుకొని నేటి వరకు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శశిధర్‌రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు వారందరూ బీఆర్ఎస్‌లోనే ఉండి వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకొని విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గుండపనేని పద్మానాగేశ్వరరావు,తీపిరిశెట్టి సుశీలరాజు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రాయపూడి వెంకటనారాయణ,చలిగంటి లక్ష్మణ్,రామినేని సత్యనారాయణ, సుంకరినాగయ్య, హసన్‌అలీ, రామాచారి, నాగేశ్వర్‌రావు, కంచుకొమ్ముల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'ఎండీఆర్'లో స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్ నిర్వహణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎండీఆర్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నందు గురువారం స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్ నిర్వహించామని ఆ పాఠశాల చైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి,ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి తెలిపారు.విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన పెంపొందించడానికి, ఎన్నికల విధానం తెలియజేయడానికి, ఎన్నికలలో ఓటర్ల ప్రాముఖ్యత అర్థం కావడానికి పాఠశాలలో ప్రతి విద్యా సంవత్సరం ఇటువంటి ఎన్నికల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతో పాటు సమాజంలో ఉత్తమపౌరులుగా ఎదగడానికి కావాల్సిన విధానాలగురించి వివరించామని తెలిపారు.బాల్యం నుండే విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందిస్తూ అన్ని రంగాల్లో రాణించటానికి కావాల్సిన పద్ధతులను తమ పాఠశాలలో నేర్పుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో పి.నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు బి.రమేశ్, రణబోతు వెంకట్‌రెడ్డి, వెంకయ్య,శ్రీను,నరేష్, చిన్నబాబు, కృష్ణభగత్ పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పీర్లకొట్టం పక్కన ఉన్న మున్సిపల్ వాటర్‌ట్యాంక్‌కు సంబంధించిన ఖాళీస్థలాన్ని ఈనెల 18 రాత్రి కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయగా ఆ కాలనీ వాసులు వ్యతిరేకించారు.అంతేకాకుండా కాలనీవాసులు కారింగుల వెంకన్న,ఆకుల రాము, రాగి రాజశేఖర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.స్పందించిన మున్సిపల్ అధికారులు ఖాళీ స్థలంలో మున్సిపల్ బోర్డు ఏర్పాటు చేసి ఈ స్థలాన్ని ఎవరు ఆక్రమించుకున్న శిక్ష అర్హులని తెలిపారు. దీంతో ఆ స్థలం ఆక్రమణదారుల నుండి కాపాడినట్లైంది.స్థలంలో అంగన్వాడీ భవనంగానీ, ఓపెన్‌జిమ్, చిల్డ్రన్స్‌పార్క్‌ను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని ప్రసాద్,కుక్కడపు నర్సింహారావు,ఆర్.గోపి ,ఇందిరాల రాంబాబు, పి.కోటేశ్వర్‌రావు, వేముల శ్రీను, భద్రయ్య,నాగాచారి, రామాచారి పాల్గొన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఎడతెరిపి లేకుండా మూడురోజులుగా కురుస్తున్న ముసురువానతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. గురువారం నకిరేకల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మూడురోజులుగా ఎడతెరిపి లేకుండ వర్షం కురుస్తోందని, కుంటలు మడుగులు దగ్గరకు వెళ్లొద్దని సూచించారు. దారివెంట నడుచుకుంటూ వెళుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలను పట్టకునే ప్రయత్నం చేయొద్దని, విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులను అవసరమైతేనే ఇంటినుంచి బయటకు వెళ్లనివ్వాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:: ప్రియదర్శిని

భారీ వర్షాల నేపథ్యంలో మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కోరారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు.ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

నకిరేకల్ :ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నకిరేకల్ నుండి పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూయస్పిసి నాయకులు యాట మదుసూధన్ రెడ్డి, బి.వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండో పిఆర్సిని ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి.నర్సింహమూర్తి, యాకూబ్ ఆలీ, ఆర్.రఘు, ఎండి. రఫీ, యం.నాగరాజు, కె.శ్రీనివాస్, పి.భూపాల్, ఎ.శంకర్, బి.సైదులు, పి.తిరుమలయ్య, బి.వేణుగోపాల్, వి.శ్రీనివాస్ నర్సింహాచారి, ఎల్.నగేష్, ఆర్.రాకేష్, యాదగిరి, జి.భద్రయ్య, ఎన్.సత్యనారాయణ, జయసాగర్, మహేశ్వర్, కె.రవి కుమార్, రాజేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నగేష్, ఉపేందర్ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

మినీ గురుకుల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చివ్వెంల

మినీ గురుకుల ఉద్యోగుల సమస్యలనురాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య డిమాండ్ చేశారు.గురువారం కలెక్టరేట్ వద్ద మినీ గురుకుల ఉద్యోగుల ధర్నాకు హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా శాఖ కార్యదర్శి బండిపాపిరెడ్డి, జిల్లా శాఖ సోషల్ మీడియా కన్వీనర్, చివ్వెంల మండల శాఖ అధ్యక్షులు దుర్సోజు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి సైదానాయక్, ఉపాధ్యక్షులు మునుగోటియాదయ్య, గురుకుల ఉద్యోగులు లక్ష్మీ, పద్మ, ప్రతిభ, ఉమా, శ్రీలత, శ్రీనివాస్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలకు బూత్‌లెవల్ శిక్షణా కార్యక్రమం

పాలకవీడు : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తహసీల్దార్ శ్రీదేవి అధ్యక్షతన మండలంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ స్రవంతి మాట్లాడారు.ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదులో బీఎల్ఓలు పరిశీలించాల్సిన అంశాలు, ఎలక్షన్ ప్రక్రియలో బీఎల్వోల పాత్ర, ఓటర్లజాబితా రూపకల్పనలో వారి బాధ్యతను గుర్తు చేశారు.ఆగస్టు, అక్టోబర్ నెలలో ప్రత్యేక ఓటర్ల జాబితా నమోదు తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కమలాకర్, నేరేడుచర్ల మండల డీటీ ప్రసంతి, మాస్టర్ ట్రైనీలు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు రజినికాంత్, చంద్రయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ 16వ వార్షికోత్సవం

చివ్వెంల :మండలపరిధిలోని ఖాశీంపేటలో బేతెస్థ మినిస్ట్రీస్ 16 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య ప్రసంగికులు పాస్టర్ సీహెచ్ శ్యామ్ ప్రసాద్ ఆలమూరు,పాస్టర్ పి జె రూబెన్ చెన్నై ,పాస్టర్ సిహెచ్ డేవిడ్ బాపట్ల, అర్చ్ బిషప్ యం పి హెచ్ యస్ .మోజెస్ నల్గొండ, సిస్టర్ ఎలీస్ మద్దినేని ఆస్ట్రేలియా నుండి పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు చెప్పి,600 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమవిందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ ఇరుగు శ్యాంసన్, పాస్టర్ ప్రేమయ్య, పాస్టర్ రూబెన్,పాస్టర్ హోసన్నా, పాస్టర్ గాబ్రియేల్,పాస్టర్ దేవయ్య,పాస్టర్ సురేష్, పాస్టర్ కోక ఏసురత్నం, పాస్టర్ భాస్కర్, పాస్టర్ పీటర్,వల్లపట్ల దయానంద్, వంగూరి దానియేలు, దేవరకొండ దానయ్య,ఆదిమల్లబాబు,మామిడి ఉపేందర్, ప్రవీణ్, జాకార్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు అండగా యూటీఎఫ్

కోదాడరూరల్:కేజీబీవీ ఉపాధ్యాయులకు యూటీఎఫ్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు అన్నారు.గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ముట్టడికి తరలివెళుతున్న వాహనాలను యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రారంభించి మాట్లాడారు.కేజీబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని చింతలపాలెం, మునగాల, పాలకీడు ఉపాధ్యాయ సిబ్బంది హైదరాబాద్‌లోని ఎస్‌పీడీ కార్యాలయం ముట్టడికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం పాలెం మండల ప్రధాన కార్యదర్శి మాదాసుబాబు, చింతలపాలెం, మునగాల, మేళ్లచెరువు, నడిగూడెం కేజీబీవీ సిబ్బంది ఆసియా, విజయలక్ష్మి, నాగమణి, నాగేంద్ర, లలిత, కొత్తూరు విజయ, లక్ష్మి, శ్రీలత మల్లేశ్వరి, సునీత, సరిత,ఉష, విజయ, జానీభేగం, సునీత ఊర్మిళ, నాన్ టీచింగ్ సిబ్బంది కాంతమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నాగారం: కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.గురువారం తిరుమలగిరి పట్టణకేంద్రంలోని ఆయన నివాసంలో ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన గైగుల్ల నరసయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో పార్టీ నుండి మంజూరైన ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరంమణివెంకన్న, బీఆర్ఎస్ మండల నాయకులు దోమల బాలమల్లు,సర్పంచ్ యానాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెనుప్రమాదం

కోదాడరూరల్:పట్టణ పరిధిలోని కోమరబండ గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రహదారి పక్కకు దూసుకపోయి పెను ప్రమాదం తప్పిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..టీఎస్ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళున్న క్రమంలో పట్టణపరిధిలోని కోమరబండ గ్రామ సమీపంలోకి రాగానే రహదారి పక్కనే ఉన్న చెట్లు, మట్టి దిబ్బలను ఢీకొట్టి బస్సు ఆగింది.బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రయాణికుల ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమీపంలో చెరువు ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని అదే ప్రమాదం జరిగి ఉంటే అనేకమంది మృత్యువాత పడే వారిని స్థానికులు తెలుపుతున్నారు.

మద్దెల నాగేశ్వరరావు మృతి తీరని లోటు

సూర్యాపేట : సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి మామ మద్దెలనాగేశ్వరరావు అకాల మరణం బాధాకరమని, ఆయన మృతి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు.గురువారం స్థానిక జనగాం క్రాస్‌రోడ్‌లోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మద్దెల నాగేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నర్సింహారావు, మేకనబోయిన శేఖర్,వీరబోయిన రవి, మేకనబోయిన సైదమ్మ పట్టణ కమిటీ సభ్యులు వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య పాల్గొన్నారు.